**GOVERNMENT DEGREE COLLEGE**

**NARASANNAPETA - SRIKAKULAM DIST- 532421**

**(Affiliated to Dr.B.R.Ambedkar University,Etcherla -Srikakulam Dist.)**

**Accredited with NAAC - "B" Grade**

---

# WORLD WATER DAY 2026

## Awareness programme







## Rally







## Poster Presentation










# Press clippings



మీ 24 న్యూస్ | నరసన్నపేట మండల వార్త

## నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ వాటర్ డే అవగాహన కార్యక్రమం

**మీ24న్యూస్, మార్చి - 25** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా బుధవారం "జల మహోత్సవ్"పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి. లత మాట్లాడుతూ, నీరు మన జీవనానికి అత్యంత ముఖ్యమైన సహజ వనరు అని పేర్కొన్నారు. నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. రోజువారీ జీవితంలో నీటి వృథాను తగ్గించే అలవాట్లు అలవరుచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నీటి కొరత భవిష్యత్తులో పెద్ద సమస్యగా మారే అవకాశముందని హెచ్చరించారు.అదేవిధంగా వాటర్ సైకిల్ ప్రాముఖ్యతను వివరించి, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటంలో దాని పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. వర్షపు నీటిని సేకరించడం, భూగర్భ జలాలను సంరక్షించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ / ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.శాంతి హేమ్ మాట్లాడుతూ నీటి సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్ **మీ24న్యూస్(Mee24News)** యాప్



మీ 24 న్యూస్ | నరసన్నపేట మండల వార్త

## నరసన్నపేటలో జల మహోత్సవ్ సందర్భంగా పోస్టర్ ప్రదర్శన, ర్యాలీ

**మీ24న్యూస్, మార్చి - 26** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా "జల మహోత్సవ్"లో భాగంగా గురువారం పోస్టర్ ప్రదర్శన, అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి. లత మాట్లాడుతూ, నీటి వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నీటి ప్రాముఖ్యతపై విద్యార్థులు సమాజానికి అవగాహన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నీటి ప్రాముఖ్యత, నీటి వనరుల సంరక్షణ అంశాలపై పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్ **మీ24న్యూస్(Mee24News)** యాప్



B.gopalakrishna
Sr Reporter, మన శ్రీకాకుళం
way2.co/sqcxrp
Narasannapeta (M)

## నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జల మహోత్సవ్ కార్యక్రమం

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా "జల మహోత్సవ్ " ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిగ్రీ కళాశాల నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. జల మహోత్సవం పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మానవ జీవన అవసరానికి ప్రధాన అవసరమైన నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రిన్సిపల్ పెద్దాడ లత సూచించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతిహేమ్ అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.